బీఆర్ఎస్ గెలుపును ఆపలేరు

ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, ఏప్రిల్ 22: బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరని, ఎన్నికుట్రలు చేసినా పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలువడం ఖాయమని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో ఐదో వార్డు అధ్యక్షుడిగా మహ్మద్ వాజీద్, తొమ్మిదో వార్డు అధ్యక్షుడిగా మామిడి శంకర్‌ను నియమించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి బీఆర్ఎస్ అభ్యర్థికి మెజార్టీ వచ్చేలా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాట్లాడే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. గ్రామస్థాయిలో బీఆర్ఎస్ బలంగా ఉందని, అందుకు ప్రతి ఓటు బీఆర్ఎస్‌కే పడేలా ప్రతి ఒక్కరినీ కలువాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, కౌన్సిలర్ చందు, నాయకులు మల్లేశం, నర్సింగరావు, శ్రీధర్, అల్తాఫ్, ఉమార్, గంగిశెట్టి రవీందర్, స్వామి పాల్గొన్నారు.

గజ్వేల్‌లో వార్డు అధ్యక్షులను నియమించిన ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాం

రణం శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతిధులు,కార్యకర్తలు

రాయపోల్, ఏప్రిల్ 22 : బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటామని ఆపార్టీ దుబ్బాక నియోజక వర్గ బీసీ సంఘం సమన్వయకర్త, సీనియర్ నాయకుడు రణం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. దౌల్తాబాద్ మండలం చెట్లనర్సంపల్లి, తిర్మాలాపూర్, మహ్మద్‌షాపూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు సోమవారం గొడుగుపల్లిలోని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నట్లు గుర్తు చేశారు.కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి ఉద్యమాల్లో పాలుపంచుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉద్యమకారులకు పార్టీలో ఎల్లప్పుడు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రి హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వెంట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుని దుబ్బాక ప్రజల సత్తాను చాటి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపీటీసీల ఫోరం దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు బం డారు దేవేందర్, సర్పంచ్‌ల ఫోరం మా జీ అధ్యక్షుడు సర్వుగారి యాదవరెడ్డి, మాజీ సర్పంచ్ వేమ జనార్దన్, నాయకులు నాగరాజు, సత్తయ్య, మల్లేశం, ప్రవీణ్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, వెంకటయ్య, రాజనర్సు, వేమ కృష్ణ, సత్యనారాయణ, స్వామి, బీఆర్ఎస్ వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు శివంది నర్సింహులు పాల్గొన్నారు.

మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపిస్తాం

కొండాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

రంగధాంపల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి, ఏప్రిల్ 22 : సార్వత్రిక ఎన్నికల్లో మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిస్తామని ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ నమిలే భాస్కరాచారి, ఏఎంసీ మాజీ చైర్మన్లు నంట బాపురెడ్డి, సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొండాపూర్‌లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని జిమ్ముక్కులు చేసినా ప్రజలు మాజీ సీఎం కేసీఆర్ వెంటే ఉన్నారన్నారు. వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు ధీ మా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు లింగం, నర్సింహారెడ్డి, బాల్‌నర్సయ్య, బైర య్య, మల్లేశం, సుధీర్ పాల్గొన్నారు.

గెలుపు కోసం కృషిచేయాలి

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 22 : మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, రైతు బంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు వంగ నాగిరెడ్డి ఉన్నారు.

సోమవారం సిద్దిపేట పట్టణ పరిధిలోని రంగధాంపల్లిలో బీఆర్ఎస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని కౌన్సిలర్ వంగ రేణుకాతిరుమల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి బీఆర్ఎస్ పార్టీయే కారణమని, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక కృషితో సిద్దిపేట అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రశాంత్, రామచంద్రారెడ్డి, ఆంజనేయులు, హరీశ్, తిరుమల్, లింగం, సత్యనారాయణ, యాదగిరి పాల్గొన్నారు.

వికాస్ గ్రామర్‌స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

చేర్యాల, ఏప్రిల్ 22 : ఫీజులు చెల్లించలేదని విద్యార్థులను ఎండలో నిలబెట్టి, పరీక్షలకు హాజరుకాకుండా చేసిన వికాస్ గ్రామర్ స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్‌రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలకు తల్లిదండ్రులు వచ్చి ఫీజులు చెల్లించకపోతే స్కూల్‌కు రావొద్దంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థి ఫీజు చెల్లించలేదని వారం రోజుల క్రితం వికాస్ గ్రామర్ స్కూల్‌కు చెందిన బస్సు డ్రైవర్ విద్యార్థిని బస్సు నుంచి కిందికి దించివేశారన్నారు. సమావేశంలో నాయకులు రాకేశ్‌రెడ్డి, నితిన్, హరి, శివ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీలకు చేర్యాల విద్యార్థులు

చేర్యాల, ఏప్రిల్ 22 : కేరళ రాష్ట్రం కొల్లం జిల్లాలోని చిల్డన్ పార్క్‌లో ఈ నెల 27,28వ తేదీల్లో నిర్వహించే జాతీయ స్థాయి కరాటే సెమినార్‌లో చేర్యాలకు చెందిన విద్యార్థులు, కోచ్‌లు పాల్గొనున్నట్లు తెలంగాణ ముఖ్య శిక్షకుడు, చేర్యాల పట్టణ వాసి సెన్సాయి ఎంఎస్ పాషా తెలిపారు. సోమవారం ఆయన పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ నుంచి సీనియర్లు, జూనియర్ల బృందం పాల్గొంటుందని తెలిపారు. సొప్పరి ఎల్లాదాసు, విజ్జగిరి ప్రభాకర్, సీహెచ్.మల్లేశం, పొన్నబోయిన నవీన్, జూనియర్ విభాగంలో మెహరామిరాజ్, జిర్రి లోకేశ్, సీహెచ్.రిషిత్ పాల్గొంటున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి సెమినార్‌లో అడ్వాన్స్ టెక్నిక్స్, అయ్యర్ కటాస్, కుమ్మితే, బొంకాయి వివిధ అంశాలపై ప్రత్యేక శిక్షణ, పోటీలు ఉంటాయన్నారు.కేరళకు వెళ్తున్న సీనియర్, జూనియర్ల బృందానికి కరాటే రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎల్లాగౌడ్ తదితరులు అభినందనలు తెలిపారు.

కేరళ సెమినార్‌కు హాజరుకానున్న బృందంతో ఎంఎస్ పాషా

కొండగట్టుకు తరలిన స్వాములు

మద్దూరు (ధూళిమిట్ట), ఏప్రిల్ 22 : మద్దూరు మండల కేంద్రంలో 41 రోజుల పాటు హన్‌మాన్ దీక్షాధారణ చేసిన స్వాములు మాలవిరమణ కోసం సోమవారం మద్దూరు నుంచి కొండగట్టుకు తరలివెళ్లారు. ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకుడు పానుగంటి తిరుపతయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం సంకీర్తనలు, భజనలు చేసుకుంటూ సామూహికంగా ఊరేగింపుతో వివి ధ వాహనాల్లో కొండగట్టుకు వెళ్లారు.

కొండగట్టుకు తరలివెళ్తున్న హనుమాన్ స్వాములు

'కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు'

హుస్నాబాద్, ఏప్రిల్ 22: ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీల పేరు చెప్పి ప్రజలను కాంగ్రెస్ నమ్మించి మోసం చేసిందని కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ విమర్శించారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలో రోడ్‌షో అనంతరం తిరుమల గార్డెన్‌లో జరిగిన హుస్నాబాద్ నియోజకవర్గ బూత్ స్థాయి కార్యకర్తలు, నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని నమ్మబలికి అనంతరం గ్యారెంటీల ఊసెత్తడం లేదన్నారు.అధికారంలోకి రాగానే సోనియమ్మ చేతుల మీదుగా ఎస్టీలకు పోడుభూముల పట్టాలిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పటికీ చేయడం లేదన్నారు.మహిళలకు రూ.2,500, పింఛన్ రూ.4వేలు, రైతు బంధు రూ.15వేలు, కౌలు రైతులకు రూ.12వేలు, పంటకు రూ.500 బోనస్, రూ.2లక్షల రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్ నాయక్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీరామ్ చక్రవర్తి, నాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, రామ్‌గోపాల్‌రెడ్డి, తిరుమల, సంతోష్, స్వరూప, దొడ్డి శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, హేందర్‌రెడ్డి, వెంకటేశం, లక్ష్మారెడ్డి, వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బండి సంజయ్

వడదెబ్బ చాలా ప్రమాదకరం

గజ్వేల్, ఏప్రిల్ 22: వడదెబ్బ చాలా ప్రమాదకరమైందని, ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని కోటమైసమ్మ దేవాలయ సమీపంలోని బస్తీ దవాఖానను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు, మందుల స్టాక్‌ను పరిశీలించారు. దవాఖానలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరాతీశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎండల తీవ్రత తగ్గే వరకూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, డాక్టర్ గౌతమి, ఏవో రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బస్తీ దవాఖానలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్

కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఐకేపీ పీడీ

అక్కన్నపేట, ఏప్రిల్ 22: మండలంలోని పెద్దతండా, చౌటపల్లి, గోవర్ధనగిరి, నందారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఐకేపీ జిల్లా ప్రాజెక్టు మేనేజర్(పీడీ) విద్యాసాగర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులతో మాట్లాడారు. మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 11 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 4774 క్వింటాళ్ల ధాన్యాన్ని 112 మంది రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోళ్లలో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2,203, బీగ్రేడ్ ధాన్యానికి రూ. 2,183 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందని చెప్పారు. కార్యక్రమంలో డీఎం ప్రసాద్, ఏపీఎం శ్రీనివాస్, ఏఈవో మనోజ్ఞ, సీసీలు రాజు, భిక్షపతి, వీవోఏలు కౌసల్య, రేణుక, రాజు పాల్గొన్నారు.

గోవర్ధనగిరి కొనుగోలు కేంద్రంలో తేమశాతాన్ని పరిశీలిస్తున్న పీడీ విద్యాసాగర్

రాజకీయ ప్రముఖులకు ఆహ్వానం

ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ముదిరాజ్ కులస్తులు

కొండపాక(కుకునూరుపల్లి), ఏప్రిల్ 22 :కొండపాక మండలంలోని దుద్దెడలో మే 2 నుంచి 4వ తేదీ వరకు ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో జరిగే పెద్దమ్మ ఆలయ ఐదో వార్షికోత్సవానికి రావాలని పలువురు ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. మా జీ మంత్రి, మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధుతో పాటు పలువురి నాయకులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. కార్యక్రమంలో ముదిరాజు సంఘం అధ్యక్షుడు మిద్దె శివకుమార్, పెద్దమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు చిలుముల శ్రీనివాస్, నాయకులు చిలుముల కనకయ్య, పోతుగంటి నర్సింగరావు, కాట యాదగిరి, పార్ల కొండల్, జగపతి, నాగరాజు పాల్గొన్నారు.

నాగులబండ వద్ద రూ.2 లక్షలు సీజ్

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 22 : ఎలాంటి ఆధారాలు లేకుండా కారులో తరలిస్తున్న రూ.2 లక్షల నగదును సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులు సీజ్ చేశారు. సిద్దిపేట అర్బన్ మండలంలోని నాగులబండ వద్ద త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్, ఎస్సై భాస్కర్, సిబ్బందితో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా సిద్దిపేట పట్టణానికి చెందిన సుందరయ్య కారులో రూ.2 లక్షలు తీసుకెళ్తుండగా సీజ్ చేశారు.

చెక్‌పోస్టు వద్ద రూ.60వేలు పట్టివేత

కొమురవెల్లి, ఏప్రిల్ 22 : కొమురవెల్లి మండలం ఐనాపూర్ చెక్‌పోస్టు వద్ద చేర్యాల సీఐ శ్రీను, కొమురవెల్లి ఎస్సై నాగరాజు, స్టాడికల్ సర్వేలెన్స్ టీమ్ సిబ్బందితో కలిసి సోమవారం వాహనాలను తనిఖీ చేశారు. మద్దూరు మండలంలోని తోర్నాలకు చెందిన ఆకుల యాదగిరి (బెక్కల్ ఎంపీటీసీ) తన కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకువెళ్తున్న రూ.60వేలను పోలీసులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేస్తున్నామన్నారు. రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకువెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు.

సీజ్ చేసిన నగదుతో సిద్దిపేట త్రీటౌన్ పోలీసులు

జర జాగ్రత్త !

- పిల్లలు ఆడుకునే కరెన్సీ నోట్లు ఇస్తున్న వ్యాపారులు

చేర్యాల, ఏప్రిల్ 22 : గ్రామాల్లో ఉల్లిగడ్డ విక్రయించే వ్యాపారుల వద్ద కొనుగోలు చేస్తున్నారా తస్మాత్ జాగ్రత్త..తక్కువ ధరకు ఉల్లిగడ్డలు, పప్పు తదితర నిత్యావసర వస్తువులు విక్రయిస్తున్నామంటూ గ్రామాల్లో తిరిగి వ్యాపారం చేస్తున్న పలువురు వ్యక్తులు పిల్లలు ఆడుకునే కరెన్సీ ఇచ్చి మోసం చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులను టార్గెట్ చేసి నకిలీ నోట్లు అంటగడుతున్నారు. మండలంలోని కడవేర్గు గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు సోమవారం ఉదయం ఉల్లిగడ్డ విక్రయించుకునేందుకు వచ్చిన ఓ సంచార వ్యాపారి వద్ద కొనుగోలు చేసింది. ఇందుకు రూ.200ను సదరు వ్యక్తికి ఇవ్వగా ఆ వ్యక్తి రూ.100తో పాటు కొంత చిల్లరను వృద్ధురాలికి ఇచ్చాడు. అనంతరం ఇంటికి వెళ్లిన సదరు వృద్ధురాలు మొబైల్ ఫోన్ రీచార్జి చేయించుకునేందుకు గ్రామంలో ఉన్న కిరాణాషాపుకు వెళ్లి రూ.100 కరెన్సీ నోటు ఇచ్చింది. సదరు కిరాణా నిర్వాహకుడు నోటును పరిశీలించి ఇది పిల్లలు ఆడుకునే కరెన్సీ నోటని గుర్తించి ఇది ఎక్కడి నుంచి వచ్చిందని ఆరా తీశాడు.దీంతో సద రు వృద్ధురాలు ఉల్లిగడ్డ అమ్మిన వ్యక్తి ఇచ్చినట్లు తెలిపింది. నకిలీ కరెన్సీ నోటు ఇచ్చిన విషయం ఇరుగుపొరుగు వారికి తెలియడంతో ఉల్లిగడ్డ విక్రయించిన వ్యక్తి కోసం గాలించినప్పటికీ అప్పటికీ గ్రామం నుంచి సదరు వ్యక్తి వెళ్లిపోయాడు. ఉల్లిగడ్డ,ఎల్లిగడ్డ, కందిపప్పు తదితర వాటిని విక్రయించేందుకు వచ్చే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పలువురు కోరుతున్నారు.

వృద్ధురాలికి ఇచ్చిన నకిలీ కరెన్సీ నోటు

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 22: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి అన్నారు. సోమవారం మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో మద్దూరు, చేర్యాల మండలాల పంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ అధికారులతో తాగునీరు, పారిశుధ్యంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. నీటి సమస్య ఉన్న గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. వీధుల్లో చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలన్నారు. నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, ఎంపీవో ఖాజా మోహినుద్దీన్, మిషన్ భగీరథ ఏఈ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరికి తరలిన నాయకులు

నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులకు సూచనలు చేస్తున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, ఏప్రిల్ 22 : భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపు మేరకు చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల నుంచి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్‌పై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఉత్తమ ఫలితాలు సాధిస్తుందన్నారు.

స్వాగత ఫ్లెక్సీల తొలిగింపు

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 22: ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లిలో దుర్గామాత ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా భక్తులకు స్వాగతం పలికేందుకు వివిధ పార్టీలకు చెందిన స్థానిక నేతలు ఏర్పాటు చేసిన స్వాగత ఫ్లెక్సీలను సోమవారం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసీసీ) అధికారులు తొలిగించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా ఎలాంటి ఫ్లెక్సీలు, జెండాలు, గోడ రాతలు రాయకూడదని అధికారులు సూచించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు.

బైరాన్‌పల్లిలో ఫ్లెక్సీని తొలిగిస్తున్న సిబ్బంది

ఐస్‌క్రీమ్‌లో పురుగులు

రూ.10వేల జరిమానా విధించిన అధికారులు



ఐస్‌క్రీమ్‌లో తచ్చాడుతున్న పురుగులు

గజ్వేల్, ఏప్రిల్ 22: బటర్‌స్కాచ్ ఐస్‌క్రీమ్‌లో పురుగులు రావడంతో సదురు వ్యక్తి మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయగా తనిఖీ చేసి రూ.10వేల జరిమానా విధించారు. వివరాలిలా ఉన్నాయి. మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌కు చెందిన గొడుగు రాజు రిలయన్స్ మార్టులో బట్టర్‌స్కాచ్ ఐస్‌క్రీమ్‌ను ఆదివారం రాత్రి కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లి చూడగా ఐస్‌క్రీమ్ నుంచి పురుగులు రావడాన్ని గమనించాడు. వెంటనే మార్టు నిర్వాహకులతో ఐస్‌క్రీమ్‌లో పురుగులు వచ్చాయని చూపిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. మున్సిపల్ కమిషనర్ నర్సయ్యకు సోమవారం ఫిర్యాదు చేయగా వెంటనే శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివకుమార్‌ను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఐస్‌క్రీమ్‌లో పురుగులు రావడం వాస్తవం అని తేలడంతో రిలయన్స్ మార్టుకు రూ.10వేల జరిమానా విధించారు.

గరుడవాహనంపై లక్ష్మీనరసింహుడు

బెజ్జంకి, ఏప్రిల్ 22 : బెజ్జంకి మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారిని గ్రామ పురవీధుల గుండా గరుడవాహనంపై ఊరేగించారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి స్వామివారికి స్వాగతం పలికి, కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరస్పర సహకారానికి ఒప్పందం

ములుగు, ఏప్రిల్ 22 : ములుగులోని కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, నిజామాబాద్‌లోని స్మార్ట్ ఆగ్రో ఫుడ్ పార్క్ సంస్థల మధ్య పరస్పర సాంకేతిక సహకారానికి సోమవారం అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ నీరజా ప్రభాకర్ ఆధ్వర్యంలో అధికారులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. పసుపు పంటపై పరిశోధన, నాణ్యమైన ఉత్పత్తులు అందించేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని వీసీ తెలిపారు. రిజిస్ట్రార్ భగవాన్, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ కిరణ్‌కుమార్, డీన్ రాజశేఖర్, స్మార్ట్ ఆగ్రో ఫుడ్ పార్క్ సీఈవో భట్టరామ్, డైరెక్టర్ రామ్‌బత్తుల పాల్గొన్నారు.

ఒప్పంద పత్రాలను చూపుతున్న వీసీ నీరజా ప్రభాకర్, అధికారులు

25న సిద్దిపేటకు కేంద్రమంత్రి అమిత్‌షా

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 22 : సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 25వ తేదీన జరిగే బీజేపీ బహిరంగ సభకు కేంద్ర మంత్రి అమిత్‌షా రానున్నట్లు మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు తెలిపారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల సమర శంఖాన్ని పూరించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా రానున్నట్లు తెలిపారు. దేశానికి ఏది మంచిదో ఆలోచించి కఠిన నిర్ణయాలు తీసుకునే వ్యక్తి అమిత్ షా అన్నారు. సుమారు 30 వేల మందితో సభ నిర్వహిస్తున్నట్లుతెలిపారు.

ఆశీర్వదిస్తే మీ సేవలో ఉంటా

కొండపాక(కుకునూరుపల్లి), ఏప్రిల్ 22 :ఆశీర్వదిస్తే మీ సేవలో ఉంటానని మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. సోమవారం కొండపాక మండల కేంద్రంతో పాటు దుద్దెడ, సిరసనగండ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన బీజేపీ శ్రేణులతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయాలన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి శశిధర్‌రెడ్డి, కొండపాక, కుకునూరుపల్లి మండలాధ్యక్షులు నీల సత్యం, సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్,బీజేపీలకు బుద్ధి చెప్పాలి

చేర్యాల, ఏప్రిల్ 22 : కేంద్రంలో అధికారం చేపట్టి దేశ ప్రజలకు ఎలాంటి న్యాయం చేయని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని సీపీ ఎం జిల్లా కమిటీ సభ్యుడు దాసరి ప్రశాంత్ కోరారు. మండలంలోని చుంచనకోటలో సోమవారం సీపీఎం భువనగిరి ఎంపీ